

స్పందన అర్జీలపై అలసత్వం వద్దు

ప్రజాశక్తి-నెల్లూరు: స్పందన అర్జీల పట్ల అలసత్వం చూపించకుండా వచ్చిన వాటిని చదివి ,పరిశీలించి పరిష్కరించాలని , జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో అందే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ ,వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ,డి ఆర్వో. వెంకట రమణమ్మలతో కలిసి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా, డిపిఒ సుస్మిత రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ నరసింహ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందనలో కలెక్టర్

పర్యావరణ పరిరక్షణకు సమిష్టి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

పర్యావరణ పరిరక్షణ కోసం సమిష్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యుత్తు శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ బి.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం విద్యుత్ భవన్‌లోని స్కాడ కార్యాలయంలో నగర డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణాన్ని రక్షించేందుకు, సంరక్షించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ లైఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. వెంకట సుబ్బయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఆదా చేసేందుకు ఎల్ఈడి బల్బులు వాడడం ఎంతో మంచిదని అన్నారు. ఏ.సి.ల ఉష్ణోగ్రతలను 24 డిగ్రీలు ఉంచాలని సూచించారు.నీటిని కుండల్లో నిలువ ఉంచుకొని రెఫ్రిజిరేటర్ల వాడకం తగ్గించవలెనని తెలిపారు. స్టార్ రేటెడ్ ఎలక్ట్రానిక్ వస్తువులను వాడాలన్నారు. కాలుష్య ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. ఇంధన వినియోగం తగ్గించుకోవాలని,ప్లాస్టిక్ సంచులు వాడవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ఎస్.బాల చంద్ర, కె. రాఘవేంద్రం, సోమశేఖర్ రెడ్డి,బెనర్జీ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, అసిస్టెంట్ ఇంజినీర్స్, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ ,వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నెల్లూరు క్షేత్ర కార్యాలయం ఆవరణంలో

పర్యావరణహిత జీవన శైలి ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

దొరుకుతుందని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నెల్లూరు క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో నగరంలోని నారాయణ నర్సింగ్ కాలేజ్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆరంభానికి ముందుగా కోరమండల్ ఎక్స్ ప్రెస్ మృతుల స్మృత్యర్థం మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞను చేసి, కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా అటవీ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ప్రపంచం పంచ భూతాలతో నిర్మితమై ఉందన్నారు. గాలి, నీరు అందులో ప్రధానమైనవన్న ఆయన, వీటిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని తెలిపారు. కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, అందరూ దీన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ ప్రస్తుతం కాలుష్యం, వాతావరణ మార్పులు వంటి వాటి కారణంగా ఎదురౌతున్న సమస్యలను ప్రతి ఒక్కరం చూస్తున్నామని, ఈ పరిస్థితిలో మార్పు కోసం యువతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పిల్లల్లో పర్యావరణం పట్ల స్పృహను పెంచాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఉపాధ్యాయులు మొక్కలు పెంచేలా పిల్లల్లో ఆసక్తిని పెంచాలని సూచించారు.నారాయణ డెంటల్ కాలేజ్ హెచ్.ఓ.డి. కన్నన్ మాట్లాడుతూ ఇప్పటికే ప్లాస్టిక్ రూపంలో పర్యావరణం బాగా కలుషితం అయ్యిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్లాస్టిక్ వాడకం విషయంలో ప్రతి ఒక్కరూ విచక్షణతో వ్యవహరించాలని సూచించారు. గుడ్డ సంచీలను వాడటం, ఆహార పదార్థాల ప్యాకింగ్ కు ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించటం, వాడిన ప్లాస్టిక్ ను సరైన విధంగా పారేయటం వంటి చర్యల ద్వారా మన భూమిని, భవిష్యత్ ను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ , నారాయణ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఇందిర ,నారాయణ నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరూ మొక్కలు పెంచాలి

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని, తద్వారా వాతావరణ పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ జి.వెంకటప్రసాద్ పిలుపు నిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం ప్రాణాంతకమని, అంతే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందన్నారు. అటువంటి ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎన్‌సిడి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటం సాధ్యమౌతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోర్టులో

పర్యావరణ పరిరక్షణ పై మన మందరం బాధ్యత కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదాని కష్ణపట్నం పోర్టు సిఈఓ జిజే రావు పేర్కొన్నారు. సోమవారం 50వ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కష్ణపట్నం పోర్ట్‌లో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకు తగిన విధంగా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అందుకు తగిన విధంగా మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అలాగే ప్రతి ఒక్కరూ మన తమ తమ ఇళ్లల్లో మొక్కలను విధిగా పెంచాలని ఆయన కోరారు. అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కష్ణపట్నం గ్రామం లోని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. గోపాలపురం లోని అదాని వరల్డ్ స్కూల్లో ప్రిన్సిపాల్ సత్యనారాయణ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సి ఓ ఓ సంజయ్ కోత, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ,వేణుగోపాల్ రెడ్డి, మజ్జి విజయ్, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్,మనీష్ దావే, రామకష్ణ, శ్రీకాంత్, గంగా సతీష్, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ఉద్యోగులు కార్మికులు పాల్గొ న్నారు.

పోర్టులో మొక్కలు నాటుతున్న దృశ్యం

రౌడీ రాజకీయాలకు తెరలేపుతున్న వైసిపి

ప్రజాశక్తి-నెల్లూరు: వైసిపి ప్రభుత్వ పాలనలో జిల్లాలో టిడిపి నాయకులపై దాడులకు పాల్పడుతూ ఎప్పుడు లేని విధంగా రౌడీ రాజకీయాలకు తెరలేపుతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజు నగరంలో టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డిపై వైసిపి గుండాలు దాడికి పాల్పడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దాడి జరిగి 24 గంటలైనా, సాక్ష్యాలు కంటికి కనిపిస్తున్నా పోలీసులు పట్టిపట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆజ్ఞ లేనిదే, సజ్జల సూచనలు లేనిదే రాష్ట్రంలో ఎటువంటి దాడులు జరగవన్నారు. వైసిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పోలీసు వ్యవస్థ అంతా వైసిపి నాయకుల చెక్కుచేతల్లోకి పోయిందన్నారు. వైసిపి నాయకులు మాటలే పోలీసులకు ఆదేశాలుగా మారిపోతున్నాయన్నారు.ఈ సమావేశంలో గూడూరు మాజీ ఎంఎల్ఏ పాశం సునీల్,సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేవినేని

అజీజ్‌కు దేవినేనిఉమా పరామర్శ

అనారోగ్య నిమిత్తం చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇన్ఛార్జి అబ్దుల్ అజీజ్ ను పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు పరామర్శించారు. సోమవారం నగరం విచ్చేసిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హరనాథపురం ప్రాంతంలోని మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజా క్షేత్రం లోకి రావాలని ఆకాంక్షించారు.వారితో పాటు ఆనం వెంకటరమణా రెడ్డి, చేజర్ల వేంకటేశ్వర రెడ్డి, వేమిరెడ్డి పట్టాభి రామి రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, తాళ్ళపాక అనురాధ , సికిందర్ రెడ్డి, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో చేపట్టిన రెండో విడత మన బడి నాడు- నేడు అభివద్ధి పనులను పాఠశాలలు ప్రారంభం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా విద్యా శాఖాధికారులు, ఎంపీడీఓలు, ఎంఈఓ లు, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమై రెండో విడత మనబడి నాడు నేడు పనుల పురోగతి, జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ పై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ, జిల్లాలో రెండో విడత కింద చేపట్టిన మనబడి నాడు నేడు అభివద్ధి పనుల పురోగతిపై ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దష్టి సారించి పాఠశాలలు ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలలు ప్రారంభమవుతున్న దష్ట్యా అసంపూర్తిగా పనులు మిగిలిపోయిన పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, రోజువారీగా చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకొని, అందుకనుగుణంగా పనులు పూర్తి అయ్యేలా ప్రత్యేక దష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కందుకూరు, కొండాపురం, లింగసముద్రం, దుత్తలూరు, వెంకటాచలం తదితర మండలాల్లో జరుగుచున్న నాడు-నేడు పనుల పురోగతి పై కలెక్టర్ అసంతప్తిని వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు పనుల పురోగతిపై ప్రత్యేక దష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాడు-నేడు పనులకు సంబంధించిన ఖర్చు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు అయ్యేలా దష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్నీ పాఠశాలలకు ఈ నెల 7వ తేదీ నాటికి జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ జరిగేలా మండల విద్యా శాఖాధికారులు చర్యలు చేపట్టాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. జగనన్న విద్యా కానుక కిట్స్ కు సంబంధించి ప్రతి ఐటెం ను క్షుణ్ణంగా పరిశీలించి పాఠశాల వారీగా, తరగతి వారీగా ప్యాకింగ్ చేసుకొని ఈ నెల 7వ తేది నాటికి ఆయా పాఠశాలలకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్ అందేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మండల విద్యా శాఖాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి గంగా భవాని, సమగ్ర శిక్ష పిఒ ఉషారాణి, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్. ఎస్ఈ లు అశోక్ కుమార్, రంగ వర ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హరినారాయణన్

ఫ్లెక్సీ తొలగించాలని జనసేన వినతి

ప్రజాశక్తి-పొదలకూరు

సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు పంచాయతీలోని గేట్ సెంటర్ వద్ద పేదలకి పెత్తందారులకు మధ్య యుద్ధం అనే కొటేషన్‌తో ఫ్లెక్సీని వేసి ఉన్నారు. దానిని తొలగించాలని సోమవారం మండల రెవెన్యూ అధికారికి జనసేన నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జనసేన పార్టీ నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో అధికార వైసిపి దురహంకారంతో మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని కించపరుస్తూ పలు ప్రాంతాలు, కూడళ్లలో "పేదలకు, పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం" అంటూ సిఎం జగన్మోహన్ రెడ్డిని రాక్షసుని అవతారంలో ఉండే విధంగా పెట్టి మా అధ్యక్షులు వారిని ఆ రాక్షసుడు తినేస్తాడు అనే అర్థం వచ్చే విధంగా ఏర్పాటు చేసి ఉన్నారు. ఇలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే తుగ్లక్ పనులు సమాజంలోని పలు వర్గాల మధ్య శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశంగా మారే అవకాశం ఉందని తెలియజేశారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు మనోజ్, సంజు రాకేష్, శ్రీహరి, ఖాజా, పవన్, కార్తీక్, శశి, తదితరులు పాల్గొన్నారు.

'వరికూటి'కి మిగిలేది చెంబే:టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు: కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిపై వైసిపి తాత్కాలిక ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్ బాబు నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే సోమవారం తెలిపారు. ఎమ్మెల్యే స్వామి అవినీతి చేస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎందుకు చేతులు ముడుసుకొని కూర్చుందో అశోక్ బాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొండపి నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలు, నాయకులు మొదలుకొని ఇన్‌ఛార్జి వరకు అందరూ పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే స్వామిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొండపి ఎమ్మెల్యే స్వామి విసిరిన సవాళ్లను స్వీకరించలేని స్థితిలో అశోక్ బాబు ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దగ్గర మెహర్బానీ పొందాలని, ఎలాగైనా ఇన్‌ఛార్జి పదవిని నిలబెట్టుకోవాలని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కొండపి నియోజకవర్గం ప్రజలపై ఏమాత్రం ప్రేమ, అభిమానం ఉంటే అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించి వారి అభివద్ధికి తోడ్పడాలని సూచించారు. ఇసుక మాఫియా గురించి జిల్లాలో కోడై కూస్తుందన్నారు. ఇకనైనా ఇలాంటి నీచమైన ఆలోచనలు, నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలన్నారు. లేనిపక్షంలో నువ్వు ఈరోజు చేతబట్టిన ప్లాస్టిక్ చెంబే నీకు చివరికి మిగులుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మాట్లాడుతున్న మోషే

'అతిసారా'నివారణపై జాగ్రత్తలు

ప్రజాశక్తి-నెల్లూరు: పిల్లలకు అతిసార వ్యాధి ప్రబలినప్పుడు తీసుకోవాల్సిన చికిత్సలు, జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలని కలెక్టర్ ఎం.హరి నారాయణ వైద్యాధికారులకు సూచించారు .పిల్లలకు అతిసార వ్యాధి ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. పిల్లలకు వ్యాధి ప్రబలినప్పుడు తీసుకోవాల్సిన చికిత్సపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన వాల్‌పోస్టర్‌ను స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈనెల 5 నుంచి 19వ తేదీ వరకు అతిసార నివారణ పక్షంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ సంబంధించిన డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అతిసార వ్యాధి నివారణ,తీసుకోవాల్సిన చికిత్స పై ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఇన్‌ఛార్జి డి.ఎం.హెచ్ ఓ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో లోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. ప్రతి పీ.హెచ్. సి, వైసిపి విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడి సెంటర్లో తప్పనిసరిగా ఓ ఆర్ ఎస్, జింక్ అందుబాటులో ఉంచాలన్నారు. డయేరియా వచ్చిన పిల్లలకు 14 రోజులపాటు జింక్ తప్పని సరిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి ఆర్వో. వెంకట రమణమ్మ, డిఎం అండ్ హెచ్ ఓ. వెంకట ప్రసాద్, డి సి హెచ్ ఎస్ డా.రమేష్ నాయక్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు



వ్యవసాయాధికారి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలం వ్యవసాయ అధికారిగా వివి శిరీష రాణి సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంఏఓగా విధులు నిర్వహిస్తున్న యు. గీతాకుమారి నెల్లూరు డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్ (డి.ఆర్.సి) బదిలీ అయ్యారు. గీతాకుమారి స్థానంలో డిఆర్సిలో పని చేస్తున్న శిరీష రాణి నియమితులయ్యారు. విధుల్లో చేరిన శిరీష రాణికి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి సన్మానించారు. అధికార బాధ్యతలు స్వీకరించిన ఎంఏఓ శిరీష రాణి వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల గురించి గ్రామ వ్యవసాయ సహాయకులతో చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత కలిగిన రైతులకు అందజేసే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని శిరీష రాణి సూచించారు. కార్యక్రమంలో ఎస్.డి. షర్మిల విఏఎలు, వ్య వసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

11 కెవి విద్యుత్ లైన్ తొలగించండి..

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక24 డివిజన్ పరిధిలోని జక్కా వెంకయ్య నగర్, ఇందిరమ్మ కాలనీలలో ఇళ్ల మధ్యలో గల 11 కె.వి. కరెంటు లైన్ తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్‌కు డివైఎఫ్ఐ- ఐద్వా జక్కా వెంకయ్య నగర్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమానికి హాజరైన ఐద్వా, జక్కా వెంకయ్యనగర్ కమిటీ సభ్యులు 11 కె.వి. కరెంటు లైన్లు ఇళ్ల మధ్యలో ఉందని, ఈ ప్రాంతంలో నివాసం ఉన్న ప్రతి ఒక్కరు సామాన్య మధ్యతరగతికి చెందిన వారు కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో భయాందోళనల నడుమ జీవిస్తున్నారన్నారు. ఈ సమస్యను అధికారులు గుర్తించి కోరారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో సైడు కాలువలు ఒక్కటి కూడా లేని దుస్థితి అందువలన మురుగు నీరు రోడ్ల మీదనే ప్రవహిస్తున్నది అందువలన పందులు దోమల బెడద అధికమవుతున్నది ఈ సమస్యను కూడా అధికారులు పరిశీలించి వెంటనే సైడ్ కాలువలు మిగిలిన సీసీ రోడ్లను నిర్మించాలని డివైఎఫ్ఐ సిపిఎం స్థానిక ప్రజల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాము. ఈకార్యక్రమములో డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షుడు వంకదారి శ్రీనివాసులు స్థానిక డివైఎఫ్ఐ నాయకులు సాయి, సంతోష్,నాగరాజు,కష్ణమూర్తి, ఐద్వా నాయకులు స్వప్న, సుశీల, భారతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎవిఆర్‌పై దాడి అమానుషం

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలో కిలారి వెంకటస్వామినాయుడు అపార్టుమెంట్ వద్ద పట్టపగలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి పై దాడి జరగడం అమానుషమని, ఈ దాడికి పాల్పడిన నిందితులను పోలీసులు కఠినంగా శిక్షించాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం నగరానికి విచ్చేసిన ఆయన టిడిపి నాయకులతో కలిసి ఎస్పిని కలిసి కేసు నమోదు, దాడికి సంబంధించిన సాక్ష్యాల సేకరణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ కేసు బెయిలబుల్ సెక్షన్లలో కాకుండా హత్యా కేసుగా పోలీసులు పరిగణలోకి తీసుకొని నాన్ బెయిలబుల్ కేసుగా నమోదు చేయాలని సూచించారు. ఈ మేరకు జిల్లా టిడిపి నాయకులతో కలిసి ఎస్పికి వినతి పత్రం అందజేశారు. ఘటన జరిగి 24 గంటలు అవుతుందని జిల్లా పోలీసు అధికారులు విచారణ వేగవంతం చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అనం వెంకటరమణ రెడ్డి,పాశం సునీల్, వేంకటేశ్వర్లు రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-పొదలకూరు: పంచాయతీ పరిధిలోని చిట్టేపల్లి సమీపంలో ఐటిఐ కళాశాల వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేపింది.చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మతదేహం కుళ్లిపోవడంతో పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సిఐ సంగమేశ్వర రావు, ఎస్ఐ కరిముల్లా సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వడదెబ్బకు ఇద్దరు వృద్ధులు మృతి

ప్రజాశక్తి- గుడ్లూరు: తీవ్రమైన ఎండలు వడగాలులు వేయడంతో వడదెబ్బకి సొమ్మసిల్లి పడిపోయిన ఇద్దరు వద్ధులు మతి చెందారు. ఈ సంఘటన పట్టణంలోని గిరిజన కాలనీ చెమిడిత పాడులో సోమవారం చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు.. గుడ్లూరు గంధర్వ కాలనీలో జె.రామయ్య (85) చిమిడిదబాడులో మొగిలిశెట్టి రావమ్మ (85) మృతి చెందారు. తీవ్రమైన వేడిమి సెగ గాలులతో పలువురు వద్ధులు అస్వస్థతకు గురయ్యారు.

మాట్లాడుతున్న ఇంటూరి రాజేష్

దండయాత్ర చేయడం సిగ్గు చేటు

ప్రజాశక్తి -కందుకూరు: కొండేపి టిడిపి ఎమ్మెల్యే డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి ఇంటి పైకి వైసిపి నాయకులు దండయాత్ర చేయడం సిగ్గుమాలిన చర్య అని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. మరుగుదొడ్లలో అవినీతి జరిగితే నాలుగేళ్లుగా వైసిపి ప్రభుత్వం ఏమీ చేయలేదని ప్రశ్నించారు. నిజాయితీపరుడైన ఎమ్మెల్యే డాక్టర్ స్వామి పై పసలేని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవటానికి వైసిపి ఇన్చార్జి అశోక్ బాబు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. ఇలాంటి చర్యలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



వినతిత్రం సమర్పిస్తున్న స్థానికులు

సబ్ కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి -కందుకూరు: సబ్ కలెక్టర్‌కి పెద్ద బజారు వాస్తవ్యులు ఎదురు బావి విషయం గురించి స్థానికులు సోమవారం సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఇస్కాల సురేంద్ర, పబ్బిశెట్టి వరదరాజ, నల్లమల్లి ప్రసాద్, పద్మనాభుని శ్రీనివాసులు, చన్నా రామాంజనేయులు, బోణాల శ్రీధర్, కంకణాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్నకి చెబుదాం'

ప్రజాశక్తి -ఉలవపాడు

తహశీల్దారు కార్యాలయంలో జరిగిన జగనన్నకి చెబుదాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి రెండు అర్జీలు స్వీకరించారు. కరేడు గ్రామానికి సంబందించిన బొడ్డు గోపాల్ రెడ్డి తన భూ సమస్య గురించి అర్జీ ఇవ్వడం జరిగింది. భీమవరం గ్రామానికి సంబందించిన లేళ్లపల్లి వేణుగోపాల్ తన భూమిని ఆన్ లైన్‌లో నమోదు చేయవలెనని అర్జీ ఇచ్చారు. తహశీల్దారు వారు ఆర్జీలను సకాలంలో పరిశీలించి పరిష్కరించగలనని హామీ ఇచ్చారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సమస్యల సత్వర పరిష్కారమే ముఖ్యోద్దేశంగా ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపిడిఒ కన్నం హేమలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కా రం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'జగనన్నకు చెబుదాం' అనే కార్యక్రమం చేపట్టి నట్లు చెప్పారు. అంతేకాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం 1902 టోల్ ఫ్రీని కూడా ప్రారంభించిందని తెలిపా రు. అలస్యానికి అవకాశం లేకుండా ప్రజలకు నిర్ణీత గడువు లోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలు జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా అందుతాయన్నారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో ఎదురయ్యే సమస్యలకు కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పరిష్కారమయ్యే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ ముక్తార్ బాషా, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ హేమలత

ధర్నా చేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులు

రాజకీయ వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాజకీయ వేధింపులు ఆపాలని మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు డిమాండ్ చేశారు. మండలంలోని ఎంఇఒ ఆఫీస్ దగ్గర సోమవారం ఏపీ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ధర్నా కార్యక్రమం జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మిరెడ్డి రేవతి, పరుచూరి శీనమ్మల ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులపై రాజకీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, వీటిని ఆపాలని తెలిపారు.కనీస వేతనం 10 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదో తేదీలోపు వేతనాలు బిల్లులు ఇవ్వాలని కోరారు. ఇకపోతే మెనూ ఛార్జీల కింద 20 రూపాయలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ధరలకనుగుణంగా బడ్జెట్ పెంచాలని తెలిపారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. హైస్కూల్లో పనిచేస్తున్న భోజనం కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని తెలిపారు. కార్మికులకు యూనిఫామ్ ఇవ్వాలని ఈ పథకాన్ని ప్రయివేటు సంస్థలకు అప్పగించరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు దామవరపు రమణమ్మ, పూసల కామాక్షమ్మ, ఈదూరు సునంద, పైడి వనమ్మ, పత్రా నాగమణి, బి.రోజా, నెల్లూరు నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలని పాదయాత్ర

ప్రజాశక్తి-కావలి : జలదంకి పంచాయతీ పరిధిలో ఉన్న "గమళ్లపాలెం" గ్రామంలో ఇప్పటికి సరైన సదుపాయాలు లేవంటూ సిమెంట్ రోడ్డు వేయాలని కోరుతూ 100 మందికి పైగా గ్రామస్థులు రోడ్డెక్కారు. సోమవారం వడ్డే శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు గమళ్లపాలెం నుంచి కావలి ఆర్.డి.ఒ. కార్యాలయం వరకు 14 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. కావలి ఆర్‌డిఒ కార్యాలయం చేరుకున్న గ్రామస్తులు ప్రభుత్వ అధికారాలు త్వరగా స్పందించి రోడ్డు నిర్మాణం ఎప్పుడు జరుగుతుందో స్పష్టమైన హామీనివ్వాలని కొద్ది సేపు అక్కడ బైఠాయించారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకున్నారు. దారిపొడవునా రోడ్డు వేయాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర చేస్తున్న ప్రజలకు కేతిరెడ్డి విష్ణుతేజ, బత్తిన మనోహర్ మజ్జిగ పంపిణి చేసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబెర్ జంపాని శ్రీనివాసులు, మాతిన కొండలరావు, మాతిన వెంకటరావు, అన్నం మనోహర్, వేణు, ముడి కిషోర్ రెడ్డి, బాలకోటయ్య యాదవ్, కుట్టుబోయిన ప్రవీణ్‌కుమార్ యాదవ్, శనివరపు ప్రవీణ్ కుమార్, వంటేరు రాకేష్, లక్ష్మణ్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలల మూసివేత అన్యాయం

ప్రజాశక్తి బిట్రగుంట : బోగోలు మండలంలో ఉన్న ఆర్‌సిఎం దళిత క్రిస్టియన్ పాఠశాలలను ఎత్తివేయడం దుర్మార్గమని ఇది జగనన్న కానుక అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి అన్నారు. సోమవారం తహశీల్దార్‌కి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలియజేశారు. పాఠశాలకు 13 ఎకరాలు స్థలం లక్షల రూపాయల విలువ చేసే భవనాలు, సౌకర్యాలు ఉన్న పాఠశాలను ఎత్తివేయడం మానుకోవాలని తెలియజేశారు. ఎస్ బాబు, వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులున్నారు.

స్థలం కోసం వినతి

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని మనుబోలు పాడు గ్రామానికి చెందిన సింగం సునీత ఇంటి స్థలం లేదని జగనన్న చెబుదాం కార్యక్రమంలో ఇన్చార్జి తహశీల్దార్ ఎన్ చెంచయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంటరి మహిళగా ఇద్దరు పల్లెలతో గూడు లేకుండా జీవనం సాగిస్తున్నానని వాపోయారు. జగనన్న కాలనీలో సందర్భంగా ఇళ్ల స్థలాన్ని కేటాయించారు కానీ ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంటి పట్టాను అందజేయాలని వారు కోరుతున్నారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ పరిశీలించి తగిన చర్యలు చేపట్టి పట్టా అందించేందుకు కృషి చేస్తామన్నారు.

ఆనం విమర్శలపై వైసిపి ఖండన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉమ్మడి రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన అనుభవజ్ఞుడు వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణ రెడ్డి తాను గెలిచిన పార్టీని విమర్శించడాన్ని ఆత్మకూరు వైసిపి నాయకులు ఖండించారు. పట్టణంలోని ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో సోమవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్యల ఆధ్వర్యంలో విలేకర్లతో మాట్లాడారు. చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ మాట్లాడారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, ఐవీ రమణారెడ్డి, సొసైటీ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, తదితరులున్నారు.

సంచులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం కావలి పట్టణ కూరగాయల మార్కెట్ వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం గుడ్డ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భముగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వద్దు గుడ్డసంచులే ముద్దు అని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ని నివారించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా, సలహాదారు చేవూరు. ప్రభయ్య, జాయింట్ సెక్రెటరీ మారుబోయిన. నాగరాజు, ఉపాధ్యక్షులు, దేవరకొండ. విజయ్, సభ్యులు షేక్.చానా (పూలు), షేక్. కరీముల్లా, జాగర్లపూడి. సాయిశివ, సయ్యద్. హాఫిజ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ అందుబాటులో రెడ్‌క్రాస్

ప్రజాశక్తి-కావలి : అన్నీ వర్గాలకు చెందిన సేవానిరతి కలిగిన ప్రముఖ వ్యక్తుల సమ్మేళనం కావలి రెడ్‌క్రాస్ అని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రెడ్‌క్రాస్ భవనంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాల ముగిపు వేడుకలు నిర్వహించారు. గత 25 సంవత్సరాల నుండి రెడ్‌క్రాస్ జీవిత సభ్యులుగా సేవలందిస్తున్న పలువురిని ఘనంగా సత్కరించారు. ఎంఎల్‌సి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా త్వరలో తలసేమియా సెంటర్, హోమ్ నర్సింగ్ సేవలు ప్రారంభిస్తామన్నారు. రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులుగా వ్యవహరించిన కూరపాటి ఆదినారాయణ రెడ్డి, పోషక సభ్యులు దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు, గంధం అంకమ్మ, డాకారపు లక్ష్మి సరస్వతీదేవి, వేములపాటి మాధవరావు జీవిత సభ్యులు తుమ్మలపల్లి గోపాలకృష్ణ మూర్తి, డాక్టర్ బండి వెంకటేశ్వర్లు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, బచ్చు వీరాస్వామి, వేమూరు బాలకృష్ణ మూర్తి, నందనవనం సీతాలక్ష్మి, మొగిలిశెట్టి జమున, అన్నవరం సీతారామలక్ష్మి, అన్నపూర్ణ, అమర నాగేశ్వరావు, పార్వతీశంకర్, హరినారపరెడ్డి, యెల్చూరు వెంకటేశ్వర్లు, డాక్టర్ టి కృపారావు తదితరులను జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో గుప్త దాత సహకారంతో కావలిరూరల్ సమీపంలోని రోడ్డు పక్కన పల్లెలలో ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న నిరుపేద గిరిజన యాచకులకు సోమవారం నిత్యావసరాలు అందజేశారు. విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వై.కిరణ్ కుమార్, సంస్థ సభ్యులు ఏం అజిత్ బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జి సురేంద్ర పాల్గొని సరుకులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వై కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో తమ ట్రస్ట్ ద్వారా కూడా సేవలు అందిస్తామని విజయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ తెలియజేశారు.

ఆస్తులను కాపాడుకోండి

ప్రజాశక్తి కొండాపురం : జగనన్న సకల సదుపాయాలతో ఇల్లు నిర్మించి పేదలకు స్థిరాస్తులను ఇస్తున్నారని వాటిని కాపాడుకొని భావితరాలకు కానుకలుగా ఇవ్వాలని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కోరారు. మండలంలోని గండవరంలో సోమవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్మిత స్థలాల పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎంపిడిఒ పి సుబ్రహ్మణ్యం, జె జ్యోతి, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, నాయకులు అల్లం పావని మోహనకృష్ణ, అల్లం సత్యం, పెనాక శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి రాజేష్‌రెడ్డి, ఎసికె ముజీబ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వం

ప్రజాశక్తి-జలదంకి : ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించడమే అధికారుల ధ్యేయమని డిఎల్‌డిఒ అధికారిని కనకదుర్గ భవాని అన్నారు. కావలి వైద్యశాలలో జలదంకి మండలం అన్నవరం పంచాయతీ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ఆమె జనన ధ్రువీకరణ పత్రాలను సోమవారం అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా అన్నవరం పంచాయతీ కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులు జనన ధ్రువీకరణ పత్రాల కోసం కావలి వైద్యశాలకు చేరుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలు విద్యను అభ్యసించే పిల్లల తల్లిదండ్రులు అన్నవరం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కార్యకర్త డి.రాజేశ్వరమ్మ లు ఏరియా వైద్యశాలలోని ఆర్.ఎం.ఒ. కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన కనకదుర్గ భవాని జనన ధ్రువీకరణ పత్రాలను పిల్లల తల్లిదండ్రులకు అందజేశారు.

కల్వర్టును ఢీకొన్న కారు

ప్రజాశక్తి-వరికుంటపాడు : కారు అదుపుతప్పి కల్వర్టును ఢీ కొట్టి పక్కనే ఉన్న గుంతలో పడిన సంఘటన మండలంలోని జడదేవి సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. డ్రైవర్ తెలిపిన వివరాల మేరకు.. కడప నుండి గిద్దలూరు వెళ్ళే క్రమంలో ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. స్వల్ప గాయాలు కావడంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి గాయపడ్డ వారిని తరలించారు. సమాచారం అందుకున్న జాతీయ రహదారి సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో వెలికి తీసి కారును పంపించివేశారు.

ఏడుగురు నిందితులు అరెస్టు

-రూ.30లక్షల 50వేలు సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు : జల్సాలకు అలవాటు పడి, మద్యానికి బానిసలై తమ అవసరాలకు దొంగతనం చేసి పోలీసుల కళ్లు గప్పి తిరుగుతున్న 7 మంది నిందితులను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో ఆ 7గురు నిందితుల నుండి రూ. 30 లక్షల 50 వేల విలువ చేసే సుమారు 85 సవర బంగారు, ఒక కెజి వెండి, ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, ఒక బైకును స్వాధీనం చేసుకున్నారని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అరెస్టు చేసిన నిందితుల వివరాలు, స్వాధీనం చేసుకున్న సొత్తును మీడియా ముందు ప్రవేశపెట్టారు.

గ్రావెల్ తవ్వకాలపై విచారణ జరిపించాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన వామపక్ష, కాంగ్రెస్, జనసేన నేతలు

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో గత 4 సంవత్సరాలుగా విచ్చలవిడిగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని, అక్రమ లే అవుట్లలో గ్రావెల్‌ను అక్రమంగా తోలుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ, కావలి అఖిల పక్షకమిటీ సభ్యులు నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి పట్టణం, కొత్తపల్లి, ఆర్.సి.పాలెం, రుద్రకోట, బోగోలు తిప్ప, దగదర్తి తదితర గ్రామాల్లోనూ చెరువుల్లోనూ అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎటువంటి అనుమతులు లేవు. భారీ గనులను తలపించే విధంగా గ్రావెల్‌ను తవ్వుతున్నారన్నారు. జాతీయ రహదారులకు దగ్గరగానూ గ్రామాలకు దగ్గరగానూ ఈ గ్రావెల్ తవ్వకాల జరుగుతున్నాయని తెలిపారు. వర్షాలు పడి ఆ గనుల్లో నీరు చేరితే పశువులు, ప్రజలు ప్రమాదాల భారిన పడే అవకాశం చాలా ఎక్కువగా ఉందన్నా రు. గ్రావెల్ టిప్పర్ రూ.7వేల వరకు విక్రయిస్తూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, కోట్లు విలువ చేసేగ్రావెల్‌ను అక్రమంగా కొల్లగొడుతున్నారని విమర్శించారు. అక్రమంగా గ్రావెల్ తవ్వకదారులకు స్థానిక ప్రజాప్రతినిధులు మద్దతుగా ఉంటున్నారు. రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా చర్యలు లేవు, కనీసం పరిశీలన కూడా లేదని తెలియజేశారు. కావలి నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లు విచ్చల విడిగా వెలిశాయని, కన్వర్షన్లు ఉండవు.. నుడా అనుమతులు ఉండవు.. పంట కాలువలు, శివాయి, అసైన్డ్, కుంటలు, శ్మశానాలు ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్నారని దుయ్యబట్టారు. అక్రమంగా తవ్విన గ్రావెలను ఈ లేఅవుట్లకు తోలుతున్నారని లేఅవుట్లకు చుట్టూ దళిత, గిరిజన కాలనీలకు దారి లేకుండా భారీ గోడలను నిర్మిస్తున్నారని తెలియజేశారు. రుద్రకోటలో ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో జరుగుతున్న అక్రమ గ్రావెల్ అడ్డుకున్నారని ఆ గ్రామ దళితులపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. తక్షణమే దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని గత రెండు రోజుల క్రిందట మైనింగ్ అధికారులు పరిశీలించారని, జె.సి.బిలు టిప్పర్లు సీజ్ చేశామని మీడియాకు తెలియజేశారు. కానీ ఆ సీజ్ చేసిన వాహనాలు ఎక్కడ కూడా అప్పజెప్పలేదన్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలపై, విచ్చలవిడిగా వెలసిన అక్రమ లేఅవుట్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్, సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, పి. పెంచలయ్య, జనసేన జిల్లా కార్యదర్శి జి.కిషోర్, పొబ్బ సాయి విఠల్, గడే నాగార్జున, సిపిఐ నాయకులు కె.నాగార్జున, కాంగ్రెస్ నాయకులు కె.అనిల్ కుమార్, సిపిఐ (ఎం.ఎల్) నాయకులు ఎల్.లక్ష్మీరెడ్డి, మైనార్టీ నేత సయ్యద్ హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

ప్రజాశక్తి-మర్రిపాడు

వైసిపి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిగా ఉందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. అభివద్ధి జరగలేదని విమర్శలు చేస్తున్న వారు అభివృద్ధి ఏ విధంగా జరుగుతోం దో తాము వివరిస్తామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన బాగాలేదంటూ విమర్శలు చేస్తున్నారని, ఒక రోజు నియోజక వర్గాన్ని సందర్శించి అభివృద్ధి జరగలేదని చెప్పడం మంచిది కాదన్నారు. విమర్శలకు ప్రతి విమర్శ చేస్తారులే అనే విధంగా ఉండకూడదన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థలను రద్దు చేయాలని అనడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.

నేడు జిల్లాలో ప్రవేశించనున్న

మున్సిపల్ కార్మికుల జాతా

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ కార్మికులకు పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలుకై జరుగుచున్న రాష్ట్ర ప్రచార జాత మంగళవారం జిల్లాలో ప్రవేశిస్తుం దని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పేస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు అయ్యప్ప గుడి సెంటర్‌కు చేరుకుం టుందని, గాంధీబొమ్మ వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం జరిగే రాష్ట్ర జాతాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతాలో మున్సిపల్ కార్మికులు భారీ స్థాయిలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గిరిజనులకు న్యాయం చేస్తా : ఆర్‌డిఓ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి గిరిజన కాలనీలో ఇటీవల గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వం 30 ఏళ్లుగా వారికి కేటాయించిన ఇళ్లను నామమాత్రపు డబ్బులు ఆశ చూపి లక్షల రూపాయలు విలువచేసే వారి ఇల్లు, పత్రాలు సమీపంలో ఉన్న వెంకట్రావుపల్లి భూస్వాములు స్వాధీనం చేసుకున్నారని విమర్శలు వస్తున్న నేపథ్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో వెంకట్రావుపల్లి గిరిజనులకు వారికి అండగా ఉండి న్యాయం చేయాలని ముందుకొచ్చిన కెవిపిఎస్ నాయకులు ఆత్మకూరు నాగయ్య ఇవాళ బాధితులతో కలిసి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కరుణ కుమారికి వినత పత్రం అందజేసి గిరిజన కాలనీలో జరిగిన పరిస్థితిని కెవిపిఎస్ నాయకులు ఆత్మకూరు నాగయ్య సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆత్మకూరు నాగయ్య, ఏపీ రైతు సంఘం నాయకులు ప్రసాద్ ఆర్డిఓ కి పరిస్థితిని వివరించారు, స్పందించిన ఆర్డిఓ పరిశీలించి గిరిజనులకు తగిన న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. కార్యక్రమంలోఎం నాగయ్య, ఐద్వా నాయకులు కొండా లక్ష్మమ్మ, బాధితులు పాల్గొన్నారు.

చిన్నారులకు చేయూత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పెద్దమాచనూరు గ్రామానికి చెందిన రమాదేవి ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందింది. ఆ సమయంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి గ్రామానికి వెళ్లి రమాదేవి కుటుంబసభ్యులను పరామర్శించి చిన్నారులకు కొంత ఆర్థిక సహాయం అందచేసి భవిష్యత్తులో తాను అండగా ఉంటానని హామీనిచ్చిన నేపథ్యంలో సోమవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయానికి ఆ గ్రామ వైసిపి నాయకులు నారసింహారెడ్డి, ఓబుల్ రెడ్డిలను పిలిపించి పిల్లల పేర్లపై ఫిక్సడ్ డిపాజిట్ కింద నగదు జమ చేయాలంటూ రూ.45వేలు చెక్‌ను అందజేశారు. వారి కుటుంబాన్ని మరింత ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్ రెడ్డికి సహాయనిధి ద్వారా కూడా ప్రయత్నం చేస్తానని, ప్రభుత్వపరంగా రావాల్సిన పరిహారం అందించేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా విషయాన్ని తీసుకెళ్లినట్లు ఎంఎల్ఎ వివరించారు.

ఇన్‌ఛార్జి ఎడిఎగా చెన్నారెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి సబ్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎడిఎగా పి.చెన్నారెడ్డి సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామపురం మండలం వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఉదయగిరి ఇన్‌ఛార్జి ఎడిఎగా బాధ్యతలు చేపడుతున్నామన్నారు. ఇక్కడ ఎడిఎగా పనిచేస్తున్న బాలాజీనాయక్ ప్రకాశం జిల్లా దర్శి బదిలీపై వెళ్లారన్నారు.

పసుపు కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

పసుపు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ ఎస్ పవన్ కుమార్ సోమవారం ప్రారంభించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఈ కార్యక్రమం ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ తేదీ వరకు పసుపు కొనుగోలు జరుగుతాయని ఈ క్రాఫ్‌లో నమోదు చేసుకున్న ఉదయగిరి, సీతారాంపురం, దుత్తలూరు, వరికుంటపాడు పసుపు రైతులు తమ పసుపు పంటను క్వింటాకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 6,850 మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఈ కొనుగోలు కేంద్రం ఏర్పాటు సూచనలతో త్వరితగతిన చేస్తున్నామని గతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని రైతుల పేరున దళారులతో మోసపోయామన్నారు. అందుకే రైతు భరోసాల ద్వారా ఈ క్రాప్ చేసిన రైతుల ద్వారా తమ పంటను సిఎం ఎఫ్‌లో పంట నమోదు చేసుకున్న రైతుల నుండి పంట కొనుగోలు చేస్తామన్నారు. జిల్లాలో పసుపు రైతులు 180 ఎకరాలలో 216 మంది రైతులు పంట వేయగా ఈ క్రాఫ్ నమోదు చేసుకోగా ఇంకా 30 మంది రైతులు నమోదు చేసుకోలేదన్నారు. వారు కూడా త్వరగా 6వ తేదీ సాయంత్రం వరకు పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయ అధికారులకు సహకరించి ఇబ్బందులకు గురికాకుండా తక్కువ మోతాదులో పసుపు తీసుకోవచ్చు నాణ్యతను పరిశీలించి అనంతరం గోని సంచలనం సిబ్బంది సరఫరా చేస్తారన్నారు. అందుకు ప్రతిరైతు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వింజమూరు ఉద్యాన శాఖ అధికారి షేక్ షహీల్, కొట్టాలపల్లి సొసైటీ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి సంక్షేమమే సిఎం లక్ష్యం

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్రంలో సామాన్యుడి సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని అల్లంపాడు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరించారు. తాము విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నామని, పలు దఫాలుగా కరెంటు ఏఈ దృష్టికి తీసుకెళ్లినా తమ సమస్య తీరలేదని ఎంఎల్ఎ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను, వారికి సంక్షేమ పథకాలను అందించేందుకు బృహత్తర ఆశయంతో సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారని, అవి ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్నాయన్నారు. ఒక్కో సచివాలయం పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.10 కోట్ల నుండి రూ.18 కోట్ల వరకు సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందచేసి వారి ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. గ్రామంలో పలువురు రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, జెసిఎస్, కన్వీనర్ మోహన్ రెడ్డి, ఎంపిటిసి అబ్దుల్లా, అల్లంపాడు సచివాలయ కన్వీనర్ మౌలాలి, సర్పంచ్ కృష్ణారెడ్డి, నారాయణ రెడ్డి, గుర్రం శ్రీనివాసులు, వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, రవీంద్ర బాబు, గువ్వల వెంగళ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'మునగ' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కోవూరు

ప్రముఖ వ్యాపారవేత్త నాగేశ్వరావు జన్మదిన వేడుకలు పెన్న స్విమ్మర్స్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పలువురు ప్రముఖులు పూలమాల శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, వైసిపి నాయకులు రూప్‌కుమార్ యాదవ్, హైటెక్ ఫార్మా అధినేత వెంకటరమరెడ్డి, సంఘమిత్ర స్కూల్ కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి, ఎం.వి.ఆర్, గజరాజు భాస్కర్, విశ్రాంత ప్రొహిబిషన్ సిఐ రాజు, యువిరమణయ్య, హరిసింగ్ పాల్గొన్నారు.

ఎస్‌ఐను కలిసిన రెడ్డి సంఘం అధ్యక్షులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఇంద్రసేనారెడ్డిని సోమవారం నియోజకవర్గంరెడ్డి సంఘం అధ్యక్షులు కల్లూరి రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలం లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే స్పందించిన ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బేరి భాస్కర్ రెడ్డి, వెంకట్, నవీన్, హరికృష్ణ, రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఊరుపేరు మార్చాలని వినతి

ప్రజాశక్తి-దగదర్తి

రెవెన్యూ శాఖ పరిధిలో ఊరి పేరు మార్పు గురించి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక దగదర్తి ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఎంపిడిఒ విజయ్‌కుమార్ తహశీల్దార్ చెంచయ్య, ఎంపిపి తాళ్లూరు వెంకట ప్రసాద్ నాయుడులకు ప్రిన్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇండ్ల కృష్ణయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉత్తర్వులు జారీ చేయడంతో పెద్దపుతేడు పంచాయతీ పేరు శ్రీరామపురంగా పంచాయతీరాజ్ శాఖ గ్రామపంచాయతీ పేరును మార్పు చేశారు. అయితే రెవెన్యూ శాఖలో మాత్రం మార్పు చేయలేదని తెలిపారు. దీంతో పంచాయతీరాజ్ శాఖలో జరిగే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలలో శ్రీరామాపురం పొందుపరుస్తున్నారని రెవెన్యూ శాఖలో కులం ఆదాయం సర్టిఫికెట్‌లో అడంగల్ వంటి వాటిల్లో పెదపుత్తేడుగా వస్తుందని పేర్కొన్నారు. దీంతో గ్రామస్తులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పలుమార్లు రెవెన్యూ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకుని వెళ్లి ఉన్న సమస్య అలాగే ఉందన్నారు. ప్రస్తుతం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినతిపత్రం అందజేయడం వల్ల ఇప్పటికైనా సంబంధిత అధికారులు రెవెన్యూ శాఖ పరిధిలోని వెబ్ ల్యాండ్ అడంగల్ ఎన్ఐసి మీసేవ ఇతర ఆన్‌లైన్ సేవలో పెద్దపుత్తేడుకు బదులుగా శ్రీరామాపురం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విద్యార్థులు కోరుతున్నారు.

'జగనన్నకు చెబుదాం..'

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జగనన్నవ చెబుదాం స్పందన కార్యక్రమం సోమవారం తహశీల్దార్ సానా శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై 7 అర్జీలు వచ్చాయని తెలిపారు. మండలంలోని భూ సమస్యలపై ఆరు పంచాయతీలు పారిశుధ్యంపై ఒక అర్జీ వచ్చినట్లు ఆయన తెలిపారు. త్వరలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సిడిపిఒ పచ్చవ లావణ్య, ఎంఇఒ షేక్ మస్తాన్ వలి, ఎపిఒ శ్రీనివాసులు, ఎస్ డబ్ల్యూ ఆదిలక్ష్మి, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, ఎపిఎం ఖాజా రంతుల్లా, తదితర అధికారులు పాల్గొన్నారు.

సుధీర్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి

ఎఐసిసి వైస్ చైర్మన్, పీటర్ పాల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సంఘాల జెఎసి చైర్మన్ దేవరకొండ సుధీర్ బాబు జన్మదిన వేడుకలను పీటర్ పాల్ మినిస్ట్రీస్ కన్వీనర్ పీటర్ పాల్ ఆధ్వర్యంలో సోమవారం కావలి పట్టణంలోని స్థానిక వెంగళరావు నగర్ లోగల "పీటర్ పాల్ మినిస్ట్రీస్" ప్రాంగణంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. కుటుంబ సభ్యులు పలువురు సంఘ కాపరులు, సంఘస్తులు, అభిమానులు స్నేహితుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎ.ఐ.సి.సి నేషనల్ ప్రెసిడెంట్ గేర హనొక్, పోస్టల్ స్టాఫ్ గ్రహీత గిరిజన సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు పాలకీర్తి రవి, కలికి రాజేందర్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి, ఉపాధ్యక్షుడు సముద్రాల దావీదు, పాడేటి థామస్, ఈదూరి జైపాల్, రెవరెండ్ విజయ్ కుమార్, సంఘ కాపరి పాస్టర్ జోసఫ్, రేణిగుంట డేవిడ్, కలికి రాజేందర్ రెడ్డి, పాస్టర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాస్టర్స్, సంఘస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఒరిస్సా రైలు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కోసం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు తక్షణసాయం అందించాలని కోరారు.ఎల్లు సాల్మన్ రాజు, దానం మాల్యాద్రి, ముసలి నరేంద్ర, పంగులూరు సుధా, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

'స్పందన' అర్జీదారులకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు మజ్జిగ, భోజనం అందజేయడం అభినందనీయమని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రెడ్‌క్రాస్ జీవిత సభ్యులు, ప్రముఖ మహిళా రక్తదాత గొట్టిపాటి నిర్మల సహకారంతో ఆర్‌డిఒ కార్యాలయానికి వచ్చిన స్పందన అర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన మజ్జిగ, భోజన పొట్లాలు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి పవన్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మిషన్‌లైఫ్ 2023–28 కార్యక్రమాన్ని మండలంలోని బ్రాహ్మణపల్లిలోని ఎంఎల్ఎ మేకపాటి నివాసంలో అటవీశాఖ అధికారులతో కలిసి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రజలు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించాలని, అప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలు పర్యావరణంలో మార్పులపై ప్రధానంగా దృష్టి సారించి ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. 1972 నుంచి ఐక్యరాజ్య సమితి బృహత్ కార్యంగా పర్యావరణ దినోత్సవాన్ని ముందుకు తీసుకుపోతుందని, ప్రతిఒక్కరూ పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకునే విధంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలో 23 శాతం పచ్చదనం ఉందని, 33 శాతం ఉండాలన్నారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రస్తుతం వాతావరణంలో ఎండలు తీవ్రతరమవుతున్నాయని, ప్రతి ఒక్కరూ ప్రకతిలో జరిగిన మార్పులను మళ్లీ క్రమబద్ధీకరించే విధంగా అందరం బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో మార్పులు తెచ్చుకుంటే తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించిన వారవుతామని, సాధ్యమైనంత వరకు వాతావరణంలో మార్పులు తీసుకుని రాని జీవనశైలికి ప్రతి ఒక్కరం అలవాటుపడ్డామన్నారు. తక్కువ దూరానికి సైకిల్‌పై వెళ్లడం, ట్రెడ్ మిల్‌పై నడిచే వారు ఆరుబయట నడవడం, ఇళ్లు, పాఠశాలలు, కార్యాలయాల వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం తదితర కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఒక మొక్క పెంచే విధంగా బాధ్యత తీసుకుంటే కాలుష్యాన్ని నివారించేలా ఉండవచ్చని, గృహాలలో ఔషధ మొక్కల పెంపకం చేపడితే ఇంకా ఆరోగ్యకరంగా మారుతారని వివరించారు. సోలార్ ఎనర్జీని ప్రతి ఒక్కరూ వినియోగించేలా అవగాహన పెంచుకోవాలని, దీని ద్వారా గ్రీన్ ఎనర్జీ పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజలు పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహించాలని, అలా చేస్తే భవిష్యత్తు తరాలకు ప్రకృతి విపత్తులను కాపాడిన వారమవుతామని వివరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్‌కొండారెడ్డి, మండల వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచులు కటకం నరసింహారావు, నారాయణరెడ్డి, రామ్మోహన్, వైసిపి నాయకులు ప్రతాపరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవనశైలి అలవర్చుకుని పర్యావరణ పరిరక్షణ కోసం చొరవ చూపాలని అటవీశాఖ సిబ్బంది తెలిపారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మిషన్ లైఫ్ అవగాహనలో భాగంగా సీతారామపురంలో పర్యావరణ హిత జీవన శైలిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ భాగంగా మిషన్ లైఫ్ అవగాహన చివరి రోజులో భాగంగా శక్తి విద్యుత్, నీరుఆదా, ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణ వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ యువకులు, ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ ను వాడరాదని, విద్యుత్ పొదుపు చేయడం, ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటాలని పర్యావరణాన్ని రక్షించాలన్నారు. ఎఫ్‌బిఒలు, గౌతమ్, సలీం తదితులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : సచివాలయ సిబ్బందికి పర్యావర సంరక్షణపై అటవీశాఖ రేంజ్ అధికారి టి.ఉమామహేశ్వర రెడ్డి అవగాహన కల్పించారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉదయగిరి రేంజీ దుత్తలూరు సెక్షన్ నందిపాడు బీట్‌లోని నందిపాడు గ్రామ సచివాలయంలో ఈ అవగాహన కార్యక్రమం ను ఫడ్స్ ఎన్‌జిఒ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నందిపాడు సర్పంచ్, ఫడ్స్ చైర్మన్ రమణయ్య, పంచాయతీ సెక్రటరీ వెంగలరెడ్డి, డివైఆర్‌ఒ దుత్తలూరు శ్రీనివాస్, ఉదయగిరి ఫారెస్టర్ శ్రీనివాసులు, బీట్ అధికారులు ప్రసాద్, ఓంప్రకాష్, కవిత, లక్ష్మి ప్రస్సన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జాతీయ రహదారి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్, వై.కిరణ్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మేకపాటి గౌతంరెడ్డి అగ్రికల్చర్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ జి కరుణాసాగర్ మాట్లాడుతూ పర్యావరణ ప్రాముఖ్యతను అనర్థాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సింగల్ ప్లాస్టిక్ ఉపయోగంతో కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అన్ని శాఖల విభాగాధిపతులు టి గోపి, కృష్ణ, ఎన్ఎస్ఎస్ సంచాలకులు కిషన్ తేజ్ అగ్రికల్చర్ ఆగ్రో విభాగాధిపతి హేమలత, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జెండాచెట్టు సెంటర్ ఉత్తరంపేట సున్ని మసీద్ ప్రాంగణంలో జె.వి.వి. నాయకులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ జెవివి గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా భావించి, మన పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకొనే బాధ్యత తీసుకోవాలన్నారు. అడవులు, మన భూమికి ఊపిరి తిత్తులు లాంటివని, అవి గాలిని శుద్ధి చేస్తాయన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బి.రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పి.జానకిరామ్, కె.నారాయణ, కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, జాయింట్ సెక్రటరీ, ఖాదర్ బాష,జాన్, సుధాకర్, మాలకొండారెడ్డి, సున్నీ మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ అన్సర్, సెక్రటరీ గయాజ్, వార్డ్ఇంచార్జ్, మండలి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

పి.జి. సెంటర్‌లో.. స్థానిక విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్‌లో ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాన్ – భగీదారి అండ్ ప్రేకర్సర్ ఈవెంట్‌లో భాగంగా మొక్కలు నాటించారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్.శ్రీనివాసరావు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఏ. శివ శంకర్ రెడ్డి, స్కిల్‌హబ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం గ్రామీణం ఒట్టూరులోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ ఉన్నత పాఠశాల, కళాశాల (మోడల్ స్కూల్)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక కళాశాల ప్రధానాచార్యులు ఎన్ ఇందిరా అనిల్ కుమారీ అధ్యక్షత వహించి పర్యావరణ దినోత్సవ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం ఆప్‌కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ జెవి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యాపకులు, అతిథులు విద్యార్థులు దాదాపు 100 మంది పాల్గొన్నారు.